01ATP05F_01ATP05F.qxd 05-11-2023 PM 10:44 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 06 నవంబర్ 2023 పేజీలు : 04

ఆర్డిటీ స్టాఫ్ క్రికెట్ ఛాంపియన్స్ స్కైరైడర్స్,కళ్యాణదుర్గం

మాట్లాడుతున్న మాంచో ఫేర్రర్,విశాల ఫేర్రర్‌లు

అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 5,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో జరిగిని ఆర్డిటీ స్టాఫ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లు ఆదివారం జరిగాయి.పురుషులలో కళ్యాణదుర్గం రీజియన్,మహిళలలో స్కై రైడర్స్ ఛాంపియన్‌లుగా నిలిచాయి.కళ్యాణదుర్గం రీజియన్,శ్రీశైలం రీజియనఖ మధ్య ఎసిజిలో జరిగిన ఫైనల్‌లో టాస్‌గెలచి కళ్యాణదుర్గం ఫీల్డింగ్ ఎంచుకుంది. శ్రీశైలం 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 148 పరుగులు చేసింది.కళ్యాణదుర్గం జట్టు 18.5 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 149 పరుగులు చేశారు.కళ్యాణదుర్గం 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.స్కైరైడర్స్,అనూష అనంతపురం, అనూష బత్తలపల్లి పవర్ మధ్య ఫైనల్స్ మ్యాచ్‌లో స్కైరైడర్స్ 7 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 76 పరుగులు సాధించారు.అనూష పవర్ 7 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 56 పరుగులు మాత్రమే చేశారు.స్కై రైడర్స్ అనంతపురం 20 పరుగుల తేడాతో విజయం సాధించింది.ఆర్డిటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ మాట్లాడుతూ స్టాఫ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం ఆర్డిటీ కుటుంబమని, పురుషులు,మహిళలు టోర్నమెంట్‌లు చాలా విజయవంతంగా నిర్వహించబడ్డాయన్నారు.మహిళా సాధికారిత డైరెక్టర్ శిశాల ఫెర్రర్ మాట్లాడుతూ టోర్నమెంట్‌లో పురుషులు, మహిళలు దాదాపు 529 మంది సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. మహిళల కోసం మేము ఆర్డిటీ చరిత్రలో మొదటిసారి నిర్వహించా ము. అందరికి ఆల్ ది బెస్ట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిటీ చైర్మన్ తిప్పేస్వామి,డైరెక్టర్లు సాగర్ మూర్తి,జేవియర్, నాగేశ్వరరెడ్డి,నిర్మల్‌కుమార్,మోహన్ మురళి. కృష్ణవేణి, రాజశేఖర్, దాదా,ఆర్డీలు పుష్ప.ప్రమీల సుబ్బారావు,లక్ష్మణ్ రావు,ఏడిసిఏ కార్యదర్శి మధు ఆచారి,కోశాధికారి షబ్బీర్ అమ్మద్,ఆర్గ్ కమిటి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

పురుషు ఛాంపియన్ కళ్యాణదుర్గం జట్టు,మహిళల ఛాంపియన్ స్కై రైడర్స్ అనంతపురం జట్టు

రామగిరి,చెన్నేకొత్తపల్లి మండలాల్ని కరవు జాబితాలో చేర్చాలి

- సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీసుకపోవాలి,-మాజీ మంత్రి పరిటాల సునీత.

ఎన్‌టీఆర్,పరిటాల రవింద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళులర్పిస్తున్న దృశ్యం.,టిడిపి మ్యానిఫెస్టోను అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, నవంబర్ 05 ప్రభాతవార్త: రాప్తాడు నియోజకవర్గంలో రామగిరి,చెన్నేకొత్తపల్లి మండలాల్లో వర్షాభావ పరిస్థితులతో రైతులుఅల్లాడిపోతున్నారని ఈ రెండు మండలాల్ని కరవు జాబితాలో చేర్చాల్సిందేనని మాజీ మంత్రి పరిటాల సునీత డిమిండ్ చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఈ విషయాన్ని ఈ నెల 7న సత్యసాయి జిల్లాకు వస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకపోవాలన్నారు. ఆదివారం అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో రెండవరోజు బాబు షూరిటీ భవిష్యత్‌కుగ్యారెంటీ కార్యక్రమాన్ని స్థానిక,మండల నాయకులతో కలసి నిర్వహించి మ్యానిఫెస్టోకు సంబందించిన కరపత్రాలను ఇంటింటా అందజేసి మ్యానిఫెస్టోలోని ఆరు పథకాల గురించి వివరించారు. మ్యానిఫెస్టోపై ప్రతి ఒక్కరి నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.వైసిపి ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులు గురించి ప్రజలు వివరించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరుతో నియోజకవర్గంలోని ప్రజలందరు విసిపోయారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలోని కరవు పరిస్థితులపై స్పందించి రామగిరి,చెన్నేకొత్తపల్లి మండలాల్ని కరవు జాబితాలో చేర్చడమే కాకుండా ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పామురాయి రఘు,మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,క్లస్టర్ ఇన్‌చార్జ్ రాగే మురళికృష్ణ,స్థానిక,మండల నాయకులు,అధిక సంఖ్యలో మహిళాలు పాల్గొన్నారు.

అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి

వివాహ కార్యక్రమానికి హాజరైన ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

నల్లచెరువు, నవంబర్ 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని దేవరింటికి చెందిన ఓ వివాహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఏపిసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసిరెడ్డిని కా ంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎంఆర్ అంజినప్ప దుశ్శాలువతో సన్మానించి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కరువు సహాయక చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని, అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. ఆదివారం మండల పరిధిలోని దేవరింటిపల్లిలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరై అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. మన జిల్లాలో కరువు మండలాలుగా ప్రకటించాలని, గాండ్లపెంట, నల్లచెరువు ముఖ్యంగా కరువు తీవ్రంగా ఉన్న ప్రాంతం అని, వర్షాభావం తక్కువగా ఉన్న ప్రాంతమని వేరుశనగ, కందిపటలు ఏ పంట వేసినా కూడా రైతు నష్టపోతున్నారని, అయినా కూడా ప్రభుత్వం చలనం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. అగ్రికల్చర్ అధికారి వివరణను కోరగా అధికారంగా ఇంకా ఏమి ప్రకటించలేదని, రాష్ట్రంలో కరువు పరిస్థితి ఏర్పడడంతో కరువు సహాయక చర్యలు చేపట్టడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, కరువు మండలాలను ఆలస్యంగా కొన్ని మండలాలను ప్రకటించడం జరిగిందన్నారు. ప్రకటించిన మండలాలు కూడా సహాయక చర్యలను చేపట్టడం లేదని , ప్రక్కన ఉన్నటువంటి కర్నాటక రాష్ట్రం సెప్టెంబర్ 24న కరువు మండలాలను ప్రకటించందని, రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాలో 18 జిల్లలను ఒడిసిపట్టగా కరువుతీవ్రత ఉండే 7 జిల్లాలను మాత్రమే ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్‌టి మాప్పిర, మస్తాన్ సాబ్, హరిప్రసాద్ స్వామి, అల్తాఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాప్తాడులో దొంగ ఓట్లపై హైకోర్టుకు వెళ్తాం

- మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో అనర్హుల ఓట్లు లేవంటూ అనంతపురం, శ్రీ సత్యసాయి వైసీపీ జిల్లాల అధ్యక్షులిద్దరు ఎలక్షన్ కమిషన్ తెలియజేయడంపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో సుమారుగా 19వేల ఓట్లపై చిలుకు వరకు అనర్హుల ఓ ట్లు ఉన్నాయని ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్‌తోపాటు అందరి అధికారులకు ఫిర్యాదు చేశామని, కానీ వాటిపై ఎలాంటి స్పందన లేదని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాపా ్తడు నియోజకవర్గంలో అడ్డదారిలో గెలవాలని ప్రకాష్‌రెడ్డి ముందు నుంచి ప్రయత్నం చేస్తున్నారని, గత ఎ న్నికల్లో కూడా ఇదే పని చేశారని ఆమె ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు డబుల్ ఓట్లు, చనిపోయిన వారిని, అలాగే స్థానికంగా లేనివారిని నియోజకవర్గంలో చేర్చారని అన్నారు. వాటన్నింటినీ బూత్ లెవెల్ అధికారులు, ఏజెంట్లు గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. కానీ ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక లైసెన్స్ ఇచ్చి రీవెరిఫికేషన్ చేసి వాటన్నింటినీ సరిచేయాలని ఆదేశించిందన్నారు. అయితే రీ వెరిఫికేషన్ తర్వాత కూడా రాప్తాడు నియోజకవర్గంలో అనర్హులఓట్లు అలాగే ఉన్నాయని పరిటాల సునీత అన్నారు. జిల్లా అధికారుల దగ్గర నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్ వరకు గ్రామాల్లో తిరిగి మీరు ఏం సాధించారని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కుటుంబ సభ్యులకు తోపుదుర్తితోపాటు అనంతపురంలో కూడా ఎలా ఓటు హక్కు ఉంటుందని ఆమె అన్నారు. అలాగే పామిడి వీరాంజినేయులుకు, పొద్దుటూరు వాసులకు తోపుదుర్తి గ్రామంలో ఎలా ఓటు హక్కు కల్పిస్తారని అధికారులను నిలదీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని జిల్లా అంతటా కరవు అలుముకుందని పరిటాల సునీత అన్నారు. అయితే జిల్లానిమొత్తం కరువుజిల్లాగా ప్రకటించకుండా 14మండలాలను ఎందుకు మినహాయించారని ఆమెఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలు ఏం పాపం చేశాయని ప్రశ్నించారు. ఈ రెండు మండలాల చుట్టుపక్కల అన్ని ప్రాంతాలను కరువు మండలాలుగా గుర్తించారని కానీ ఈ రెండు మండలాలని ఎందుకు మినహాయించారో చెప్పాలన్నారు.

మహిళలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- నారీ శక్తి సమ్మేళనంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ,హాజరైన మహిళలు

అనంతపురం కలెక్టరేట్,నవంబర్ 5 ప్రభాతవార్త మహిళలు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని టివి టవర్ ఎదురుగా వున్న జిఎంఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన నారీ శక్తి సమ్మేళనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడున్న పరిస్థితుల్లో మహిళలు మనశ్శాంతితో వుండాలంటే శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. రోజులో వున్న 24 గంటల్లో మహిళలు చక్కగా ప్రణాళిక వేసుకుని సమయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో 13 ప్రాంతాల్లో, అదేవిధంగా దేశవ్యాప్తంగా నారీ శక్తి సమ్మేళనం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా మహిళా శక్తితో పాటు భారతీయ సంస్కృతికి పెద్దపీట వేస్తూ మహిళల్లో చైతన్యం కలిగించడం ద్వారా భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలను పరిరక్షించడం, దేశ సమగ్ర అభివృద్ధిలో మహిళ భాగస్వామ్యాన్ని పెంచడం, వివిధ రంగాల్లోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను కనుగొనడం, మహిళల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అనే ఉద్దేశ్యంతో నారాశక్తి సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.

వివిధ రంగాల్లో స్ఫూర్తి నింపిన మహిళామూర్తులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కి చెందిన సామాజిక కార్యకర్త, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ముదిగొండ సుష్మ, తిరుపతి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఇండిపెండెంట్ డైరెక్టర్ పెన్నా కృష్ణప్రశాంతి, ఏపి నేషనల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ లింగం ఉజ్వల, రాజమహేంద్రవరం వనవాసి కళ్యాణాశ్రమం జిల్లా ప్రముఖ్, మహిళా సమన్వయ ప్రాంత ప్రబారి, విద్యావేత్త పద్మావతి ఇరగవరపు, లలిత కళాపరిషత్ కార్యదర్శి పద్మజ, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజి మాధవి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ ప్రవుల్ల, నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ నిర్మలమురళి, వాసవి అమ్మవారిశాల మహిళా మండలి అధ్యక్షురాలు స్వర్ణలత, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ఎలాంటి లోటుపాట్లు లేకుండా విధులు నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

సభా స్థలంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లాకలెక్టర్, ఎస్‌పి,ఎమ్మెల్యేలు

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 05, ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈనెల 7వ తేదిన పుట్టపర్తికి పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి ఏయిర్‌పోర్టు నందు ఎఎస్ఎల్ నిర్వహించారు. ఏయిర్‌పోర్టు నుండి బహిరంగ సభవరకు పటిష్టమైన భద్రత కలిగి ఉండాలని, సంబంధిత అధికారులకు సూచించారు.

ముఖ్యంగా బహిరంగ సభ, బారికెడ్లు, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఇతర భద్రత ఏర్పాట్ల గురించి ఎస్‌పి ఆరాతీశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డితో కలిసి బహిరంగ సభ నందు పలు గ్యాలరీ, స్టేజ్ డెకరేషన్, ఎల్-1, ఎల్-2, కల్చరల్‌కు సంబంధించి గ్యాలరీ పరిశీలించారు. బందోబస్తు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీస్ బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లాఎస్‌పి తెలిపారు. వాహనాలకు సంబంధించిన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి విష్ణు, ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఇతర అధికారులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా పోలీస్ బందోబస్తు : ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఇరువురు ఎస్‌పిలతో పాటు 9మంది డిఎస్‌పిలు, 40 మంది సిఐలు, 121 మందిఎస్‌ఐలు, 242 మంది ఎఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, 509 మంది కానిస్టేబుళ్ళు, 96 మందిమహిళా పోలీసులు, 244 మంది హోంగార్డులు, 3 సెక్షన్‌ల ఎఆర్‌పోలీసులు, 8 స్పెషల్ పార్టీ పోలీసు బృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు.

ట్రాఫిక్ మళ్ళింపు.. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్ళింపు చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి బహిరంగ సభ శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద జరుగుతుండడంతో కొత్తచెరువు, గోరంట్ల వైపు నుండి పుట్టపర్తికి వచ్చే వాహనాలు కొత్తచెరువు,గోరంట్ల బెంగుళూరుక వెళ్ళే వాహనాలు గణేష్ సర్కిల్ నుండి బ్రాహ్మణపల్లి మీదుగా వయా హాస్పిటల్ వైపు వెళ్ళే విధంగా ట్రాఫిక్ మళ్ళింపు చర్యలు తీసుకున్నారు. వాహనదారులందరూ ఈ విషయాన్ని గమనించాలని పోలీసులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

కన్నతల్లి రుణం తీర్చుకోలేనిది

- బ్రహ్మర్షి కోటేశ్వరరావు

ప్రవచనం చేస్తున్న బ్రహ్మర్షి చాగంటి కోటేశ్వర రావు

అనంతపురం సిటీ, నవంబర్ 5 ప్రభాతవార్త జీవితంలో ఎవరి రుణమైనా తీర్చుకోవచ్చు కానీ తల్లి రుణం మాత్రం తీర్చుకోలేనిదని బ్రహ్మర్షి చాగంటి కోటేశ్వర శర్మ ఉదో ్బదించారు. ధర్మవర్ధిని ట్రస్టు ఆధ్వర్యంలో జెఎన్టఇయు మైదానంలో నిర్వహిస్తున్న మాతృచతుష్టయం అంశంపై బ్రహ్మర్షి చాగంటి కోటేశ్వరరావు రెండు రోజులపాటు నిర్వహించిన ప్రవచనాలు ఆ ది వా ం ం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నారు. జగన్‌మాతయే కన్నతల్లిగా సృష్టి లయ స్థితి చేస్తూ లోకములు రక్షిస్తోందన్నారు. ఈ సందర్భంగా కన్నతల్లి విశిష్టత వివరిస్తూ పిల్లల చేత తల్లులకు పాద పూజ చేయించి వారికి ప్రదక్షిణ చేయించి భక్తి భావాన్ని చాటుకున్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతోపాటు మానవీయ సంబందాలు బలపడటానికి సమాజంలో సంస్కృతి పరిరక్షణ తద్వారా శాంతి సామరస్యములు బలపడటానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజల కోసం ధర్మవర్ధిని చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఈ సందర్భంగా పలువురు నిర్వహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం చ ఏసేందుకు సహకరించిన వారికి బ్రహ్మర్షి చాగంటి కోటేశ్వరరావు చేతులు మీదుగా సత్కరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, నగర ప్రజలు హాజరయ్యారు.

రాజకీయ కక్షతో వృద్ధుల పింఛన్లు తొలగించడం అమానుషం

- మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి

వృద్ధుని పరామర్శిస్తున్న మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, నవంబర్ 05, ప్రభాతవార్త కేవలం రాజకీయ కక్షలతో మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకమ్మవారిపల్లిలో పలువురు వృద్ధుల పింఛన్లు తొలగించడం అమానుషమని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కమ్మవారిపల్లిలో ఓ కార్యకమ్రానికి హాజరైన పల్లెకు గ్రామంలోని పింఛన్‌దారులు ఈ విషయం ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చంద్రబాబు జైలునుండి విడుదలైన సందర్భంగా సంబరాలు చేకున్న కారణంగానే సహించలేక కక్షగట్టి తమ పింఛన్లు తొలగించారనిపల్లెకు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, ఇలాంటి కక్షసాధింపుచర్యలకు భయపడవద్దని, 2024లో రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, అప్పుడు నష్టపోయిన వారికి న్యాయం చేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అదే విధంగా గ్రామంలో కొంతమంది అనారోగ్యంతో బాధపడుతుండగా, వారి ఇళ్ళకు వెళ్ళి పరామర్శించి ధైర్యంచెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఊరువాకిలి సురేష్, దారపనేని చంద్రశేఖర్, కోనంకిగంగాధర్ పలువురు పాల్గొన్నారు.

ఇద్దరు మట్కా బీటర్లపై కేసు నమోదు

బెలుగుప్ప, నవంబర్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలో అనిమిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎగువపల్లి లీలావతి, కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన శాంతమ్మ, వీరిద్దరు మట్కా రాస్తు ఉండగా వారానికోసారి ఎగువపల్లి లీలావతి, కళ్యాణదుర్గంకు చెందిన శాంతమ్మకు ఫోన్ కాల్ ద్వారా నెంబర్లను చెప్పేది. వారానికి ఒకసారి అమౌంట్ ఇవ్వడానికి వెళ్తుండగా ఆ గ్రామానికి చెందిన ఒక ఇన్‌ఫార్మర్ సమాచారం ఇవ్వడంతో వారిని పట్టుకుని వాదరి వద్ద నుంచి 13400 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరిపై ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేశామని తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

చిలమత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త

మృతి చెందిన శివ , శివ (ఫైల్‌ఫోటో)

మండలంలోని రెడ్డిచెరువుపల్లి గ్రామానికి చెందిన శివ (25) అనే యువకుడు మండలంలోని మొరంపల్లి గ్రామ సీమలో వాస్మాల్ ద్రావణం సేవించడంతో పాటు బెల్ట్‌తో పొలం కంచెకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. శివ కోడూరుతోపు వద్ద గల గార్మెంట్స్ కంపెనీలో పనిచేసేవాడు. ఇదే గార్మెంట్స్ కంపెనీలో పనిచేసే గీత అనే ఆమెతో చనువుగా వుండేవాడని పేర్కొన్నారు. తన కుమారుని చావుకు కారణం మొరంపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్‌రెడ్డి, గీతలు బెదిరించడం వల్లనే మృతి చెందాడని మృతుని తండ్రి రామప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు.

విద్యుదాఘాతంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

లేపాక్షి, నవంబర్ 5 ప్రభాతవార్త

మృతి చెందిన సోమశేఖర్

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

మండలంలోని పులిమితి బసవనపల్లి గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కురువ సోమశేఖర్ అక్కడికక్కడే మృతి చెందారు. లేపాక్షి ఎస్ఐ గోపి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం రూరల్ పరిధిలోని వీరంపల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా బెంగుళూరులో పనిచేస్తున్నాడు. ఇటీవల తను వర్క్‌హోం పనిచేస్తూ ఖాళీ సమయాల్లో తమ పొలం పనులు చేస్తుండేవాడు. ఆదివారం సోమశేఖర్ ఒంటరిగా పొలం వద్దకు వెళ్లాడు. బోరుబావి మోటర్ స్విచ్ ఆన్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురూ మృతి చెందాడు. మృతుని భార్య ఆశా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన దాత ప్రసన్న కుమార్

గోరంట్ల,నవంబర్ 5,ప్రభాతవార్త:

విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

పట్టణంలో ఆడిగ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్నశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం నిర్మాణ పనులలో భాగంగా అమ్మవారి అలయ గోపురంకు మరియు కమ్యూనిటీ భవనమునకు పూర్తిగా రంగులు వేయుటకు ఆదివారం తమ వంతు సహకారం అందించిన బాగేపల్లి తాలుకా బాళ్లూరు గ్రామ వ్యాపృలు విజయమ్మ,లేట్ శ్రీరామకృష్ణప్ప కుమారుడు ప్రస్తుతం బెంగళూరులో నివాసమున్న కే.ఆర్.ప్రసన్న కుమార్,కేపి సంధ్య వీరి కుమార్తెలు రిధిమానందగౌడ్, రిషికానందగౌడ్ సహ కుటుంబంగా కలసి రూ. రెండు లక్షల పదివేల నూట పదహారు రూపాయలు భారి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రసాదించాలని గోరంట్ల ఈడిగ గౌడ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గిరిధర్ గౌడ్,కార్యదర్శి ఆర్టీసి వెంకటరాముడు,రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కురుబ సంఘం అధ్యక్షునిగా సామకోటి ఆదినారాయణ

నూతన అధ్యక్షులు, కార్యవర్గాన్ని అభినందిస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 05, ప్రభాతవార్త

జిల్లా కురుబ సంఘం నాయకులు సమావేశమై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం సాయి అరామంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన నాయకులు కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా సామకోటి ఆదినారాయణ, గౌరవాధ్యక్షునిగా శివానంద్, ప్రధాన కార్యదర్శిగా కేసాని ఆదినారాయణతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, కురుబల అభివృద్ధి ముఖ్యంగా పనిచేస్తామన్నారు. కురుబ సంఘం బలోపేతానికి వారి హక్కుల సాధనకై జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తామన్నారు. అలాగే మండల నియోజకవర్గ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. కురుబలను రాజకీయంగా సాంఘికంగా ఆర్థికంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. జిల్లాలో పలు కురుబ కుటుంబాలు వెనుకబడిఉన్నాయని, అలాగే విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు వల్ల ఉన్నత చదువులు చదవలేక పోతున్నారని వారిని సంఘంతరఫున ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షునిగా సామకోటి ఆదినారాయణ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

తొలగింపు ఓట్లు గుర్తింపు

గుంతకల్లు, నవంబర్ 05 ప్రభాతవార్త

ఓటర్ల పరిశీలనలో అందిన సమాచారం మేరకు బోగస్ ఓట్లును గుర్తించినట్లు ఆదివారం ఎన్నికల అధికారి ఆర్‌డిఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సదరు ఓటరుల గుర్తింపు పరిశీలనలో గుంతకల్లు మున్సిపాల్టీ పరిధిలో 4,335 ఓట్లు, మండలంలో 854 బోగస్ ఓట్లు గుర్తించడం జరిగిందన్నారు. గుత్తి మున్సిపాల్టీ పరిధిలో 1,051 ఓట్లు, మండలంలో 1,346 భోగస్ ఓట్లు గుర్తించామని, పామిడి పరిధిలో 1,996 బోగస్ ఓట్లు గుర్తించడం జరిగిందన్నారు. గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 9,582 బోగస్ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని, వాటిని తొలగించే ప్రక్రియను ప్రారంభించామన్నారు.

యువకుడు ఆత్మహత్య

గుంతకల్లు, నవంబర్ 05 ప్రభాతవార్త

ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు అనిల్‌కుమార్.

మండలంలోని దోసలుడికి గ్రామంకు చెందిన అగ్రహారం కిష్టప్ప,లతమ్మల తనయుడు అనిల్‌కుమార్ (21) అనే యువకుడు ఆదివారం క్రిమిసంహారక మందును సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబందించి మృతుని తండ్రి తెలిపిన వివరాల మేరకు... తన కుమారుడు 10వ తరగతి వరకు చదువు సాగించి కుటుంబ ఆర్థిక ఇబ్బందులకు చేదోడుగా వ్యవసాయం పనులకు తనకు సహాయకుడిగా ఉన్నాడన్నారు. ఇటీవల వ్యవసాయంలో పంటల సాగు సమృద్ధిగా లేనికారణంగా అప్పులను చేసుకున్నామన్నారు. ఉదయం సదరు అప్పుల విషయంలో తాము (భార్యభర్తలు) వాగ్వివాదంకు దిగడంను చూసిన తనయుడు జీర్ణించుకోలేక ఇల్లు వదలి బయటకు వెళ్లాడన్నారు. కొద్దిసమయంలోనే ఇంటి వెనుకభాగంలో ఉన్న శ్రీరామదాసు దేవాలయం వద్ద ఉన్నట్లు గుర్తించి తన సమీపబంధువుచే ఇంటికి పిలుచుకుని వస్తున్న తరుణంలో స్నేహితులు వచ్చి ద్విచక్రవాహనంలో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారని, అపస్మారకస్థితిలో ఉన్న తీరులో ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్య సిబ్బంది సూచించడంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంకు ఆంబులెన్స్ వాహనంలో తరలిస్తున్న తీరులో గుత్తి పట్టణ శివారుకు చేరుకునే లోగా నిర్జీవంగా మారడంతో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసిబ్బంది పరిశీలించగా మృతి చెందినట్లు నిర్ధారించారన్నారు. దీంతో అదే వాహనంలో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి శవపరీక్షల నిమిత్తం తరలించామన్నారు. ఇదిలా ఉండగా సదరు మృతుడు క్రిమిసంహారక మందును సేవించినట్లు తన స్నేహితులకు ఫోనులో సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన తమ ద్విచక్రవాహనంలో గ్రామంకు చేరుకుని సదరు దేవాలయం వద్దకు చేరుకోగా అక్కడ లేకపోవడ ంను గుర్తించి ఇంటి వద్దకు వెళ్లబోతుండగా అతని బంధువు ఇంటికి తీసుకెల్తున్న తీరులో తాము తమ ద్విచక్రవాహనంలో తరలించే యత్నంలో కాళ్లు, చేతులు వంకర తిరుగుతూ అపస్మారక స్థితిలో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. కాని మృతికి గల కారణాలు తమకు తెలియదని, క్రిమిసంహారక మందును సేవించిన తీరుపై అతని బందువు ఆసుపత్రికి తరలించకుండా ఇంటికి పిలుచుకుని వెళ్లే యత్నం తమకు చాలా భాధ కలిగిందని ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం, సదరు సంఘటనపై కసాపురం పోలీసులు మృతదేహంను శవపరీక్షల నిమిత్తం తరలింపు చర్యలతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు విధ్యుత్‌ఘాతంకు గురై రెండేళ్ల చిన్నారి మృతి

గుంతకల్లు, నవంబర్ 05 ప్రభాతవార్త

మృతి చెందిన చిన్నారి బాలుడు సిద్ధార్థ

మండలపరిధిలోని దంచెర్ల గ్రామంలో ఇంటి ముందు రహదారి ప్రక్కన ఉన్న ఓ విద్యుత్ స్థంభం తాకడంతో ఓ రెండేళ్ల చిన్నారి బాలుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విధ్యుత్‌ఘాతంకు గురై మృత్యుఒడిలోకి చేరిన విషాద సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. సదరు సంఘటనకు సంబందించి పోలీసుల, స్థానికుల సమాచారం మేరకు... దంచెర్ల గ్రామంకు చెందిన సి.భీమేష్,మౌనిక దంపతుల రెండవ సంతానమైన సిద్ధార్థ (2) ఉదయం ఇంటి ముందు ఆడుకుంటూ ఓ విధ్యుత్ స్థంభం వద్ద మూత్రవిసర్జన చేస్తుండగా ప్రమాదవశాత్తు విధ్యుత్‌ఘాతంకు గురై కిందపడ్డాడన్నారు. దీంతో గుర్తించిన తల్లిదండ్రులు హుటాహుటిన గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నారిని తరలించగా వైద్య బృందం పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఆసుపత్రి ప్రాంగణంలో సదరు చిన్నారి తల్లిదండ్రుల కడుపుకోతగా రోధనలు మిన్నంటగా స్థానికంగా చూపరులు సైతం కంటతడి పెట్టించిన వైనం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులకు వైద్యసిబ్బంది సమాచారం అందించగా వారు ఆసుపత్రిలో చిన్నారిని శవపరీక్షల నిమిత్తం తరలింపు చర్యలతో తల్లిదండ్రుల వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చర్యలు చేపట్టారు.

నేర ప్రవృత్తి వైపు తప్పు... ఆ వైపు వెళితే కఠిన చర్యలు తప్పవు...

- డిఎస్‌పి యు.నరసింగప్ప- ఇరానీ కాలనీలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

గుంతకల్లు, నవంబర్ 05 ప్రభాతవార్త

ఇరానీ కాలనీలో కాలనీవాసులను హెచ్చరిస్తున్న డిఎస్‌పి యు.నరసింగప్పతో పాటు వన్‌టౌన్, రూరల్ సిఐలు.

ప్రతి ఒక్కరు దేశ ఉత్తమ పౌరులుగా జీవితాల ఆస్వాదనే లక్ష్యంగా నేర ప్రవృత్తి వైపు తప్పు అన్న సత్యాన్ని గుర్తించి మానవత్వంతో కూడిన విలువలతో జీవనం సాగించాలని, నేర ప్రవృత్తి వైపు వెళితే మాత్రం చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని గుంతకల్లు డిఎస్‌పి యు.నరసింగప్ప తనదైనశైలిలో ఆదేశాలతో హితవుగా సూచించారు. జిల్లా ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్ ఉత్తర్వుల మేరకు ఆదివారం ఆయన వన్‌టౌన్, రూరల్ సిఐలు కె.రామసుబ్బయ్య, మహేశ్వరరెడ్డిలతో పాటు స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇరానీ కాలనీ, గంగానగర్ తదితర పరిసర ప్రాంతాలలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహణతో నేర ప్రవృత్తి కలిగిన అనుమానితుల నివాసాలపై దాడులుగా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల నివాసితులైన ఇరానీవాసులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత ప్రధానంగా నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలన్నారు. ఇతర రాష్ట్ర ప్రాంతాలలో నేరాలుగా దొంగతనాలకు పాల్పడి తప్పించుకుని దొంగసొత్తుతో తలదాచుకునే వారికి సహకారులుగా ఆశ్రయం కల్పిస్తూ ఉండటం కూడా నేరమన్న సత్యాన్ని గుర్తించాలంటూ పలు సూచనలతో హెచ్చరించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు రాకపోకలు సాగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని హితవు చెప్పారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు అనుమానాస్పద వ్యక్తుల పట్ల ప్రత్యేక నిఘా ఉంటుందని, అదేవిదంగా నేరాల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రూరల్ ఎస్సై సురేష్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు.. ఆరుగురు జూదరులు అరెస్ట్...

రూ.16,140ల నగదుతో పాటు పేకలు స్వాధీనం

గుంతకల్లు, నవంబర్ 05 ప్రభాతవార్త

వన్‌టౌన్ పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో పేకాట స్థావరాలపై ఆదివారం వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్ ఉత్తర్వుల మేరకు డిఎస్‌పి యు.నరసింగప్ప ఆదేశాలతో పేకాట స్థావరాలపై దాడులు చేపట్టామన్నారు. ఈక్రమంలో గుంతబావి స్ట్రీట్‌లోని రైల్వేట్రాక్ ప్రక్కన గల కంపచెట్ల వద్ద పేకాట స్థావరంలో జూదమాడుతున్న షేక్ అబ్దుల్ రెహమాన్,షేక్ ఫయాజ్ అహ్మద్, షేక్ ననీరుద్దీన్, షేక్ జాని,షేక్ దౌలా, పి.రసూల్ అనే 6మంది ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.16,140ల నగదుతో పాటు పేకలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

ఉత్సాహంగా ఉరగాద్రి బాలోత్సవం పోటీలు

- 300 మంది వరకు పాల్గొన్న 10వ తరగతి విద్యార్థులు

ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త

కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతున్న నిస్వార్థ ఫౌండేషన్ ప్రతినిధి

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉరగాద్రి బాలోత్సవం ఉత్సాహంగా కొనసాగాయి. ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ఉరవకొండ, చుట్టుప్రక్కల గ్రామాల నుండి 10వ తరగతి చదువుతున్న దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి మూడు విభాగాలుగా డ్రాయింగ్, స్పెల్‌బీ, చెస్, పబ్లిక్ స్పీకింగ్ అంశాల్లో పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి నవంబర్ 14న బాలల దినోత్సవం రోజు ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందని తాటికొండ వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, గీతా ప్రచారక్ దివాకర్, ఫౌండేషన్ సభ్యులు భాగ్య, మహేశ్వరి, చాందిని, స్వాతి, అమరేశ్వర్, చంద్రమోహన్, పోతప్ప, వేణుగోపాల్, నూర్, చిరంజీవి, యశ్వంత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితంలేని వ్యక్తి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఆపద్బాంధవ ట్రస్టు

- చివరి నిమిషం స్మశానానికి వచ్చిన మృతునికి కుటుంబ సభ్యులు

ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త

అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఆపద్బాంధవ ట్రస్టు ప్రతినిధులు

పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల రాములమ్మ గుడి పరిసరాల్లో 3 రోజుల క్రితం చనిపోయిన మతిస్థితిమితం సరిగ్గాలేని వ్యక్తి మృతదేహానికి ఆదివారం ఆపద్బాంధవ ట్రస్టు మేజర్ గ్రామ పంచాయతీ, పోలీసుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించింది. ట్రస్టు అధ్యక్షుడు వేల్పుల మురళి తెలిపిన మేరకు..మతిస్థితిమితం సరిగ్గాలేని ఐదు పదుల వయసు దాటికి వ్యక్తి 3 రోజుల క్రితం చనిపోగా ఎవరూ గమనించకపోవడంతో శరీరం కుళ్లిపోయి పురుగులుపడి దుర్వాసన రావడంతో స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్ఐ టి.పి.వెంకటస్వామి అక్కడి చేరుకొని విచారించారన్నారు. అతను ఎవరో ఏ ప్రాంతానికి చెందినవాడో ఆచూకీ లభించకపోవడంతో అంత్యక్రియలు చేయాలని మేజర్ గ్రామ పంచాయతీతోపాటు ఆపద్బాంధవ ట్రస్టుకు సమాచారం అందించారన్నారు. దీంతో తాను ఇతర సభ్యులతో కలిసి అక్కడికి చేరుకొని మృతేహాన్ని వైకుంఠ రథంలో వెలిగొండ రస్తాలోని హిందూ స్మశాన వాటికకు తరలించామన్నారు. చివరి క్షణంలో అక్కడికి వచ్చిన మృతుడి కుటుంబ సభ్యులు చనిపోయింది శీన అనే తమ కుటుంబ సభ్యుడని మతిస్థిమితం సరిగ్గాలేక బయట తిరిగేవాడని అతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని చెప్పి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులు నూర్‌బాష, భీమేష్, అశోక్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పుట్టపర్తికి పురందేశ్వరీ రాక

పుట్టపర్తిటౌన్, నవంబర్ 05, ప్రభాతవార్త

రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు సోమవారం పుట్టపర్తికిరానున్నట్లు ఈ మేరకు ఆ పార్టీ నాయకులు ఆదివారం ఒక ప్రకనటలో తెలియజేశారు. రానున్న సంస్థాగత ఎన్నికలకు పార్టీని బలపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి అధ్యక్షురాలు దిశా నిర్దేశ్యం చేస్తారన్నారు. ఉదయం 10 గంటలకు ఆర్.వి.జానకీరామయ్య కల్యాణమడపంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. కావున పార్టీనాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి పెద్దఎత్తున తరలిరావాలిన వారు కోరారు.

నేడు స్పందన రద్దు

పుట్టపర్తి, నవంబర్ 05, ప్రభాతవార్త

ప్రతి సోమవారంజిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాన్ని ఈ నెల 6వ తేది సోమవారం రోజున రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. 7వ తేది మంగళవారం రోజున రైతుభరోసా, పిఎం కిసాన్ మొత్తాలను రైతుల ఖాతాల్లోకి జమ చేసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టపర్తి పర్యటించనున్న నేపథ్యంలో సోమవారం జరిగే ఈ స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలియజేశారు.

ముఖ్య మంత్రి సభను జయప్రదం చేయండి

– ఎంపిపి ప్రమీలమూర్తి

గోరంట్ల,నవంబర్ 5,ప్రభాతవార్త:

పుట్టపర్తిలో రైతు భరోసా 5వ విడతలో భాగంగా మంగళవారం రైతుల ఖాతాలో జమచేసే కార్యక్రమానికి విచ్చేస్తున్న ప్రియతమ నేత,బడుగు, బలహీనవర్గాలఆశాజ్యోతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టపర్తికి విచ్చేసి రైతుల సంక్షేమం కోరకు వారి ఖాతాలోకి బటన్ నోక్కి నగదు జమ చేయు శుభ సందర్భంగా జిల్లాలోని ప్రతి రైతు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి మన ప్రియతమ నేతకు సంఘీభావం తెలియజేస్తూ భారీ బహిరం గ సభను విజయవంతం చేయాలని అదేవిధంగా పెనుకొండ నియోజకవర్గం లోని 5 మండలాలకు సంబందించిన వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ స్వచ్ఛందంగా తరలి వచ్చి జభను జయప్రదం చేయాలని కోరారు.

ఆ ఆరు పథకాలు ప్రజల జీవితాన్ని మార్చేస్తాయి - పరిటాల శ్రీరామ్

తాడిమర్రి, నవంబర్ 5 ప్రభాతవార్త

చిల్లవారిపల్లిలో ప్రచారం చేస్తున్న పరిటాల శ్రీరామ్

తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రకటించిన నూతన మినీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని, ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీ రామ్ అన్నారు. ఆదివారం ఆయన తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి తెలుగుదేశ ంప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ.. రైతులకు ప్రతి యేటా 20వేల రూపాయల పెట్టుబడి సాయాన్ని అందిస్తామన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తామని, ప్రతి నెల కుటుంబానికి 1500 ఆర్థిక సాయాన్ని అందిస్తామని, అలాగే ఒక కుటుంబానికి మూడు సిలెండర్లు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పొందు పర్చిన ప్రతి పథకం ప్రజల మనస్సును దో చుకుంటున్నాయని, గతంలో చంద్రబాబు చేసిన మంచిని, భవిష్యత్తులో చేయబోయే వాటిని ప్రజల ఒక సారి ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కూచి రాము, బిసి సెల్ నాయకులు ఆత్మకూరు శ్రీనివాసులు, నిడిగల్లు సర్పంచు భూషణం, రవీంద్రారెడ్డి, సాంబ, దుర్గా, కొనెడెల రాజశేఖర్, రాఘవ, రామానాయుడు, మరువపల్లి లక్ష్మినారాయణ, మోదువల కుంట పాపానాయుడు తదితరులు పాల్గొన్నారు.

నింబగల్లులో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం

- టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే పథకాలపై ప్రచారం

ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త

భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం దృశ్యం

మండల పరిధి లోని నింబగల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం భవిష్య త్తుకు గ్యారెం టీ-ఇది బాబు గ్యారెంటీ కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు 147, 148 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి 2024లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసే మహాశక్తి, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, అన్నదాత, యువగళం కార్యక్రమాల ద్వారా చేకూరే లబ్దిని వివరించారు. వాగ్దానాలను ఎటువంటి వివక్షకు తావు లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడం జరుగుతుందని తద్వారా జరిగే అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ సురేష్, టీడీపీ నాయకులు సిద్దప్ప, గోపి, రవి, ఉమాపతి, నూతన్ తదితరులు పాల్గొన్నారు.

రాకెట్ల గ్రామంలో ఉచిత గుండె వైద్య శిబిరం

- పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరమైన వారి గుర్తింపు

ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వజ్రకరూర్ మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో ఆదివారం అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా హాస్పిటల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సహకారంతో వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్ డి.శివమ్మ పర్యవేక్షణ జరిగిన ఉచిత గుండె వైద్య శిబిరానికి మంచి స్పందన కనిపించింది. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన వైద్య శిబిరంలో వైద్య బృందం వందలాది గుండె సంబంధ రోగులకు జీఆర్‌బీఎస్, బీపీ, ఇసీజీ, 2డి ఎకో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్లు అవసరమైన పలువురిని జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, వైసీపీ నాయకులు దయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం ముస్లింల సామూహిక ప్రార్థనలు

- నాలుగు దిక్కుల్లోని వ్యవసాయ భూముల్లో కొనసాగుతున్న ప్రార్థనలు

వ్యవసాయ భూమిలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త

వర్షం కోసం ముస్లీంలు ఆదివారం సామూహిక ప్రార్థ నలు నిర్వహించారు. మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న క్రమంలో ముస్లీంలు గత రెండు రోజుల నుండి మత పెద్ద కతిబ్‌సాబ్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్థానిక చాబాల రోడ్డులోని వ్యవసాయ భూమిలో ముస్లీంలు ప్రార్థనలు నిర్వహించారు. అల్లా దయవల్ల సంవ

03ATP05_03ATP05.qxd 05-11-2023 PM 11:05 Page 1

అనూమానస్పదస్థితిలో వివాహిత మృతి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 5, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బీసి కాలనీకి చెందిన మెహరూన్(45) అనే వివాహిత అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సిఐ తెలిపిన వివరాల మేరకు సదరు మృతి చెందిన వివాహిత మెహరూన్ తన భర్తతో విడిపోయి 10 సంవత్సరాలుగా ఒంటరిగా ఉంటోందన్నారు. మృతురాలు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోం దని స్థానికలు తెలిపారన్నారు. ఓంటరిగా ఉంటూనే తన కుమార్తె అర్షియాకు రెండు సంవత్సరాల క్రితం వివాహం చేసిందన్నారు. అర్షియా గరి భ్భణి కావడంతో ప్రసవం కోసం నెల రోజుల క్రితం బీసి కాలనీలోని పుట్టింటికి వచ్చి తల్లితో ఉంటుందన్నారు. ఆదివారం తెల్లవారు జామున తన తల్లి బయటకు వెళ్లిన ట్లు గుర్తించినట్లు అర్షియా తెలిపిందన్నారు. ఎంత సేవటికి కనిపించకపోవ డంతో ఉదయం 6 గంటల సమయంలో చుట్టుపక్కల గాలించిందన్నారు. కాగా ఇంటిలోనే ఒగదిలో పడిపోయినట్లు గుర్తించి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు తమకు వెల్లడిం చిందన్నారు. మృ తురాలు కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టు మార్టం కొరకు కదిరి ప్రభుత్వ అసుపత్రికి తరలించినట్లు సిఐ తెలి యచేశారు. సదరు మెహర్నిసాను గుర్తుతెలి యని వ్యక్తులు హత్య చేశారా లేక ఆమె ఆత్మహత్యకు పాల్పడిందా లేక సహజ మరణమా అన్న కోణంలో దర్యాప్తు చేయాల్సి ఉంటుం దన్నారు. సిఐతో పాటు ఎస్సై మల్లికార్జునరెడ్డి, ఏ ఎస్సై కిశోర్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతికి గల కారణాలను అన్వేషిస్తున్నారు.

మెహరూన్ (ఫైల్ ఫోటో)

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె

అమడగూరు, నవంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ పంచాయతీ సంగీతంపల్లి, వడ్డిపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ఆదివారం మాజీ మంత్రి, పట్టపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబునాయుడు చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీకి సంబం ధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా పల్లె మాట్లాడుతూ సైకో రాజ్యం పోవాలి సైకిల్ రాజ్యం రావాల న్నారు. రాష్ట్రంలో ఎన్నడూ ఊహించని విధంగా రాజకీయ కక్ష సాధింపు పరిపాలన సాగుతోందన్నారు. భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి తన సొంత రాజ్యాంగాన్ని జగన్‌రెడ్డి ఏర్పాటు చేసుకుని నిలువ వున్న సహజ వనరులు ఇసుకను అక్రమంగా తరలిస్తూ కోట్లు దోచుకుంటూ మద్యాన్ని తన సొంత పరిశ్రమల ద్వారా ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెట్టి, రాష్ట్రాభివృద్ధిని మరిచి జగన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మనందరి కోసం, రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఎంతో కష్టపడుతున్నారని అందరికి తెలుసన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమం త్రిగా వుండి మంచి పరిపాలన అందించిన మచ్చలేని నారా చంద్రబాబు నాయుడుని చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 16 నెలలు జైలులో వున్నారని తనతో సమానంగా జైలులో వుండాలని తన సొంత రాజ్యాం గాన్ని ఉపయోగించి బాబును అక్రమ అరెస్ట్ చేశార న్నారు. ప్రజల పక్షాన గొంతు విప్పే నాయ కుల మీద అక్రమ కేసులు, దౌర్జ న్యాలు ప్రేరేపిస్తూ రాష్ట్ర ప్రజలను భయబ్ర ాంతులకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతర ం అమడగూరు గ్రామానికి చెందిన వెంకటనారాయణ అలియాస్ చిన్న వైసిపి పార్టీ వార్డు మెంబర్ పల్లె ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, నాగరాజు, వెంకటేష్, రెడ్డప్ప, రామాంజులు, తెలుగుయువత కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కడపల కృష్ణారెడ్డి, రాజారెడ్డి, కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రామచంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మినారాయణ, నంజప్ప, ప్రభాకర్‌రెడ్డి, నారాయణస్వామి, శీన, కృష్ణప్ప, చంద్ర, అంజి, ఆర్‌ఎంపి డాక్టర్ రవి, మాజీ డీలర్లు ప్రసాద్, రెడ్డిప్ప, తిరుపాల్, మాబుసాబ్, చాంద్‌బాష, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాన్ని అందచేస్తున్న పల్లె రఘునాథరెడ్డి

పార్టీలో చేరిన వారితో పల్లె

మానవత్వం చాటుకున్న పూర్వపు విద్యార్థులు

కదిరి,
నవంబర్ 5 ప్రభాతవార్త

రూరల్ మండల పరిధిలోని ఎర్రదొడ్డి కొత్తపల్లికి చెందిన రామాంజి నేయులు ప్రమాద వశాత్తు విద్యుత్‌ఘాతుకంతో 20 రోజుల క్రితం మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో పట్నం హైస్కూల్‌లో చదివిన 2000/2001 10వ తరగతికి చెందిన పూర్వపు విద్యార్థులు మానవత్వం చాటారు. ఆదివారం కొత్తపల్లికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష రూపాయలు మృతుని కుమార్తెపై బ్యాంకులో డిపాజిట్‌చేసిన బాండును అప్పటి ఉపాధ్యాయులు రమణప్ప, మహబూబ్ ఖాన్ చేతులు మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎంఈఓ రమణప్ప స్పందిస్తూ మృతుని పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలలో సీటు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాండును అందజేస్తున్న ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు

సీఎం పర్యటనకు భారీ ఎత్తున తరలి రావాలి

కదిరి,
నవంబర్ 5 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మంగళవారం పుట్టపర్తికి విచ్చేస్తున్న సందర్భంగా వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆర్ అం డ్‌బి అతిథి గృహంలో పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం ను ంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి

భూసమస్యల పరిష్కారానికి కృషి - అనంతపురం అర్బన్ తహశీల్దార్ బాలకిషన్

అనంతపురం, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం అర్బన్ పరిధిలో నెలకొన్న భూసమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని తహశీల్దార్ బాలకిషన్ తెలిపారు. ఆదివారం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ తాను అమడగూరు మండల వాసి అన్నారు. జిల్లా భూసమస్యలపై అవగాహన ఉందన్నారు. ప్రజలకు ఎల్లవేళ లా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తాను 2008 సంవత్సరంలో కూడేరు మండలంలో ప్రభుత్వ ఉపాధ్యా యునిగా పని చేశానని చెప్పారు.

రెవెన్యూ శాఖపై ఆసక్తితో వచ్చానని అన్నా రు. రాయదుర్గం డిటిగా పని చేశానని అన్నారు. అక్కడి నుంచి 2018 సంవ త్స రంలో బెళుగుప్ప మండల తహశీల్దార్‌గా మొదట పని చేశానని అన్నారు. అక్కడి నుంచి ఆళ్లగడ్డ, గోరంట్ల, డి.హీరేహళ్, బ్రహ్మసముద్రం మండలాల తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించానని అన్నారు. ప్రస్తుత్తం బ్రహ్మసముద్రం నుంచి అనంతపురం అర్బన్ తహశీల్దార్‌గా బదిలీపై వచ్చానని అన్నారు. గోరంట్ల మండలంలో తహశీల్దార్‌గా పని చేసే సమయంలో చాలా భూస మస్యలు ఉండేవని తెలిపారు. 20 సంవత్సరాలుగా పేదలు ఇంటి పట్టాకు నోచుకోలేదన్నారు. తాను ఎమ్మార్వోగా వెళ్లిన తర్వాత ఎలాగైన పేదలకు ఇంటి పట్టా అందజేసి వారి కళ్లల్లో ఆనందం చూడాలని అనుకున్నానని అన్నారు. 30 ఎకరాలలో పేదలకు అనువైన స్థలం చూసి, ఎలాంటి వివాదాలు లేని భూమిని సేకరించి వందల మంది పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని అన్నారు. ఇళ్ల పట్టా అందుకున్న పేదల కళ్లల్లో ఆనందం చూసి ఎంతో సంతోషమయ్యిందని చెప్పారు. డి.హీరేహళ్ మండలంలో కూడా దీర్ఘకాలికంగా నెలకొన్న 50పైన భూసమస్యలను పరిష్కరించానని తెలిపారు. కలెక్టరు, జాయింట్ కలెక్టరు, ఆర్డీవోల ఆదేశా లతో అనంతపురం అర్బన్ పరిధిలో నెలకొన్న భూస మస్యను పరిష్కరిస్తూ, ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తా నని అన్నారు. రెవెన్యూ శాఖకు కూడా అనంతపురం అర్బన్ ప్రజలు సహకరి ంచాలని కోరారు.

అర్బన్ తహశీల్దార్ బాలకిషన్

దళిత ద్రోహి ముఖ్యమంత్రి వైఎస్ జగన్

కదిరి,
నవంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో రోజురోజుకు దళితులపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పట్టించుకోలేదని ఆయన దళిత ద్రోహి అని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు ఆరోపించారు. దళిత యువకునిపై దాడిని నిరసిస్తూ ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జిల్లా కంచిక చెర్లకు చెందిన శ్యామ్‌కుమార్‌పై అధికార పార్టీ నాయకులు దాడులు చేయడం తగదని, నింధితులను క ఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్యాణ్‌కుమార్, నరసింహులు, రాఘవ, హరీష్, హరి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

వైకాపా ప్రభుత్వంలో దళితులపై దాడులు

కదిరి,
నవంబర్ 5 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వంలో దళితులపై రో జురోజుకి దాడులు పెరిగిపోతున్నాయని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అద్యక్షులు సురేంద్రనాథ్ బెనర్జీ ఆరో పించారు. దళిత యువకునిపై దాడిని నిరసిస్తూ ఆది వారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జిల్లా కంచికచెర్లకు చెందిన దళిత యువకుడు శ్యామ్‌కుమార్‌పై అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడటం సిగ్గు చేటని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

టిడిపిలోకి చేరిక

కదిరి,
నవంబర్ 5 ప్రభాతవార్త

పట్టణంలోని 32వ వార్డుకు చెందిన వైకాపా నాయకులు టిఎండి అతహర్ ఆదివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన అతహర్‌కు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానం పట్ల విసిగిపోయి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారని, పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కందికుంట సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట

కేశవరెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

గార్లదిన్నె, నవంబర్ 5 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో కొండ కొండ కొట్టాలలో ఆదివారం క్షత్రపాల నరసింహస్వామి దేవాలయ భూమిలో గుడిసెలు వేసుకొనిజీవనం సాగిస్తున్న నిరుపేదలు కొంద రిని దేవాదాయ శాఖ వారు రాజకీయ నాయకులు కలిసి అక్రమంగా గుడిసెలను వేశారని కూల్చి వేయడంతో జీవనం జీవిస్తున్నటువంటి నిరుపేదలు తినడానికి కూడా సరుకులు లేనికుండా ఇబ్బందులు పడుతున్నటువంటి విషయాన్ని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి అక్కడ జీవిస్తున్నటువంటి 150 మంది నిరుపేదలకు 10 కెజిల బియ్యంతోపాటు 15 రకాల నిత్యావసర సరుకులను ఆయన అందజేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొని ఆయన మా ట్లాడుతూ.. అసంలో వైసిపి ప్రభుత్వంలో నియంతపాలన కొనసాగుతుందని అందులో భాగంగానే దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నటువంటి వారికి ఉండ టానికి ఇల్లు కూడా లేనటువంటి నిరుపేదలను కర్కసత్వంతో పోలీసుల సహకారంతో నిరుపేదలు వేసుకున్నటువంటి గుడిసెలను తొలగించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, కోమల్‌రెడ్డి, పిఎన్‌టియుసి జిల్లా అధికార ప్రతినిధిబాబయ్య, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి డాబా జగదీష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యాలు

విశ్వరూప మహాసభకు తరలిరండి - ఎంఆర్‌పిఎస్

తనకల్లు,
నవంబర్ 5, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామం నందు హరిజనవాడలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అద్యక్షులు పలక అంజినేయులు పిలుపుమేరకు, విశ్వరూప పిలుపుమేరకు, దంపెట్ల కొండయ్య, బొంతలపల్లి ఎంఆర్‌పిఎస్ పగడాల రామచంద్ర అధ్యక్షతన వంశీ, గింజల శివన్న, గింజల నరసింహులు, గింజల బాబు, మేస్త్రీ అంజి, కెవి ఆంజినేయులు, రెడ్డెప్ప, మారప్ప, కార్యకర్తలు మాదిగ బిడ్డల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్‌పి మాట్లాడుతూ ప్రతి ఇంటి యందు, ప్రతి పల్లెలో, ప్రతి పంఛాయతీలో, ప్రతి పల్లె, మండలం, జిల్లానందు మన మాదిగ బిడ్డలు అందరూ తరలిరావాలని, నవంర్ 11వ తేదిన హైదరాబాద్‌లో జరుగు విశ్వరూప మహాసభకు ప్రతి ఒక మాదిగ బిడ్డలు తరలిరావాలని, మన సత్తా ఏమిటో తెలియజెప్పాలని, మాదిగ వర్గీకరణ జరగాలని పట్టుదలతో పాదయాత్ర చేస్తున్న మందకృష్ణ అన్న పిలుపు మేరకు మనమందరం విశ్వరూప మహాసభకు హాజరుకావాలని సభా ముఖంగా తెలియజేశారు. అంతేకాకుండా మనకు వర్గీకరణ జరిగితే మన పిల్లల భవిష్యత్తు మంచిగా ఉంటుందని, ప్రతి మాదిగ కుటుంబంలో చదువుకున్న ప్రతి యువకులు అందరూ ఉద్యోగస్తులు అవుతారని మరియు మన జీవితంలో ఆనందమును నింపే ఈ కార్యక్రమమును మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆయన అడుగుజాడల్లో నడచి ఈ సభను జయప్రదం చేయాలన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు కొండయ్య

బాలాజీ వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

యాడికి,
నవంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని రాయల చెరువు గ్రామంలో బాలాజీ వడ్డెర కార్మిక సంఘం ఆధ్వర్య ంలో సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో బాలాజీ వడ్డెర కార్మిక సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్య క్రమాలు నిర్వహించాలని సంఘం అధ్యక్షులు మంజుల వెంకటేష్ సభ్యులకు తెలియచేశారు. వడ్డెర సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమాజానికి వడ్డెర్లు సైతం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చేలా తగు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, సుంకన్న, ఆదినారాయణ, రంగస్వామి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర కార్మిక సంఘం సభ్యులు

పశువులను కాపాడుకుందాం..

- అమానుషంగా కళేబరాలకు తరలించ వద్దు - యూనివర్సల్ అనిల్ స్క్వాడ్ అధ్యక్షులు ఉపేంద్రకుమార్

అనంతపురం సిటీ, నవంబర్ 5 ప్రభాతవార్త

మానవుల మనుగడలో పవువుల పాత్ర ఎంతో కీలకమని అమానుషంగా వాటిని కళెబరాలకు తరలించ వద్దని యూనివర్సల్ అనిమల్ స్క్వాడ్ అధ్యక్షులు ఉపేంద్రకుమార్ సూచించారు. అనంతపురం మార్కెట్‌యార్డులో ఆదివారం నిర్వహించిన పశువుల సంతను ఆయన తన సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ.. పశువుల ను సంరక్షిం చుకుందామని, కళెబరాలకు వాటిని విక్రయించకుండా పశుపోషణకు మాత్ర మే విక్రయించుకోవాలని సూచించారు. వ్యాపారులు కూడా పశువుల ను అమానుషంగా కాకుండా వాహనాలలో పరిమితికి లోబడే తరలించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పశు సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో సం స్థ కార్యదర్శి మురళీధర్, కోశా ధికారి విష్ణుకుమార్, కమిటీ సభ్యులు మార్కె ట్‌యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ట్రస్టు సభ్యులు

ఉచిత మెగా కంటి వైద్య శిభిరం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక అనంతపురం కమలానగర్‌లోగల గిల్డాప్ సర్వీస్ స్కూల్ లయన్స్ క్లబ్, శంకర ఆసుపత్రి బెంగుళూరు వారి ఆధ్వర్యంలో ప్రతి మొదటి ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిభిరాన్ని 2015వ సంవ త్సరం నుంచి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మాట్లాడుతూ.. ఈ కంటి వైద్య శిభిర ంలో పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారిని ఉచిత కళ్లజోళ్లు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గత మూడు నెలలుగా సేవలు అందిస్తున్న ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మినారాయణ, సెక్రెటరీ కె.అసిపుద్దిన్, ట్రెజరర్ డా.సునందరాయుడు, జిల్లా చైర్మన్ షేక్ నబిరసూల్, జాయింట్ ట్రెజరరి కె.లక్ష్మి ఉమామహేశ్వరి, జోన్ చైర్మన్ లలిత ప్రభాకర్, విద్యార్థులు కె.నవీన్‌కుమార్, తేజశ్విని, అమృత, రాజేశ్వరి, భువనేశ్వరి, దివ్యశ్రీ, రమాదేవి, శ్యామల, ఎర్రిస్వామి, శ్రీకాంత్, జి.నందిత, తుకారం అశ్విని, సంతోష్‌నాయక్, అజయ్, గౌతమ్, సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణుప్రియకు సర్టిఫికెట్ ఆఫ్ సర్వీస్‌ను ప్రధానం చేశారు.

కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కలూరులో నాకాబంది

యల్లనూరు,
నవంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని కల్లూరు గ్రామంలో ఆదివారం తెల్లవారుజా మున సిఐ సుబ్రమణ్యం సిబ్బందితో కలిసి నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానాస్పదంగా వున్న వారి ఇళ్లతో పాటు రౌడీషీటర్ల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అలాగే అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న అనుమానం వున్న వ్యక్తుల దుకాణాలను తనిఖీ చేశారు. రౌడీషీటర్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలకు వెళ్లరాదని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

జూడో పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

యాడికి, నవంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన జోనల్ జూడో పోటీల్లో కోనఉప్పలపాడు గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి బంగారు పతకాలు సాధించినట్లు సర్పంచు రామలక్ష్మమ్మ తెలిపారు. ఈ జూడో పోటీలకు తాడిపత్రి, గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాల నుండి మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు తమ తమ జూడో పోటీల్లో ప్రతిభ ప్రదర్శించడం చాలా గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయులు చిన్నపెద్దన్న, సర్పంచు రామలక్ష్మమ్మ తెలిపారు. ఈ పోటీల్లో దాదాపు 80 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు పిడి సరోజ, కాంచన, రవికుమార్‌లు తెలిపారు. ఈ పోటీలకు పర్యవేక్షణ అధికారిగా రెడ్డప్పరెడ్డి (ఖేల్ ఇండియా జూడో కోచ్) వ్యవహరించారు. బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు కోనఉప్పలపాడు గ్రామానికి చెందిన వారు కావడం విశేషం. బాబయ్య, పికెవిఎన్ కుమార్, కె.నాగేష్, ఎస్.స్నేహవర్ధన్, మహిధర్ 10వతరగతి కోనఉప్పలపాడు జూనియర్ కలాశాల విభాగాల్లో ఈ క్రీడాకారులు ప్రతి భచాటి బంగారు పతకాలు సాధిం చినట్లు సర్పంచు తెలిపారు. పోటీల అనంతరం క్రీడల యొక్క విశిష్టత ను తెలుపు తూ క్రీడలు మానిసక ఉల్లాసానికి, ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యలో తప్పకుండా రాణిస్తా రన్నారని ప్రధానోపా ధ్యాయులు చిన్నపెద్దన్న, సర్పంచు రామలక్ష్మమ్మ, రామాంజినేయులు తెలిపారు. అనంతరం జూడో పోటీల్లో విశేష ప్రతిభ చాటిన క్రీడాకారులకు పతకా లు అందచేసినట్లు సర్పంచు తెలిపారు.

జూడో పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

పెండింగ్‌లో ఉన్నటువంటి ఓటర్ లిస్ట్ త్వరగా పూర్తి చేయండి

- ఎలెక్టోరల్ రిజిస్ట్రార్ అధికారి సుధారాణి

గార్లదిన్నె,
నవంబర్ 5 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో పిఎస్ నెంబర్ 44, 45, 46, 47, 48లను స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా తహశీల్దారు ఉషారాణితో కలిసి బిఎల్‌ఓలకు తగు సూచనలు జారీ చేయడం జరిగింది. పెండింగ్‌లో ఉన్నటువంటి క్లెయిమ్స్ అన్నింటినీ త్వరగా విచారణ చేసి పూర్తి చేయాలని, ఇందులో బిఎల్ఎల భాగస్వామ్యం ఉండేలాగా చర్యలు తీసుకోవలెనని, వాలెంటీర్లను ఎన్నికల ప్రక్రియలో వినియోగించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు, సూపర్‌వైజర్ విఆర్ఓ, బిఎల్ఓలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎలక్టోరల్ రిజిస్ట్రార్ అధికారి సుధారాణి

సినీ దర్శక, నిర్మాత జన్మదిన వేడుకలు

అమడగూరు,
నవంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆదివారం కర్ణాటక సినీ దర్శక, నిర్మాత కో డూరు బాలసుబ్రమణ్యం జన్మ దిన వేడుకలను ఘనంగా జరు పుకు న్నారు. అమడగూరు గ్రామానికి చెందిన కోడూరు బాలసుబ్రమణ్యం సినీ దర్శక, నిర్మాతగా స్థిరపడ్డారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని మం డల కేం ద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తాను తీసుకున్న సిని మాలను ఆదరిస్తున్న ప్రజలకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియచేశారు. త్వరలో తెలుగులో కూడా సినిమా ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జయరాంరెడ్డి, పెద్దక ప్రభాకర్‌రెడ్డి, బేల్దారి వెంకటేష్, బోరు ఆంజి, నారాయణస్వామి, పగ డాల శ్రీనివాసులు, రాతర రవి, నారాయణ, ఉపాధ్యా యులు సుకుమార్, రాతర లక్ష్మీనారాయణ, వల్లిపి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఈ నెల 11న ఛలో హైదరాబాద్‌కు తరలి రండి

- ఎమ్మార్పిఎస్ విహెచ్‌పిఎస్ నేతల పిలుపు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

దశాబ్దాల కాలం నుంచి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి 59 ఉపకులాలకు సమన్యాయం జరగాలనే సంకల్పంతో ఎన్

04ATP05_04ATP05.qxd 05-11-2023 PM 10:45 Page 1

ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడమే బాబు లక్ష్యం
- టిడిపి నియోజకవర్గ వర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, నవంబర్ 5 ప్రభాతవార్త

ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడమే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని 35వ వార్డు పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో బవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విపరీత విధానాలను వివరిస్తూ టీడీపీ ప్రకటించిన పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందుతోం దన్నారు. అందులో భాగంగానే అప్రజా స్వామికంగానే అనైతికంగా చంద్రబాబును అరెస్టు చేశారని దుయ్యబట్టారు. ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురా వాలన్న సంకల్పంతో చంద్రబాబునాయుడు రాజమహేంద్ర వరం లోని మహానాడులో మినీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారని, టిడిపి పొత్తుతో జనసేన అధినేత మరో నాలుగు పథకాలను ప్రతిపాదించారని రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో మినీ మేనిఫెస్టోను ప్రకటించిన తర్వాత విస్తృతంగా ప్రజల్లోకివెళ్తామన్నారు. చంద్రబాబు ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తుంటే అపూర్వమైన స్పందన లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. అపద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైకాపా వచ్చే ఎన్నికల్లో ప్రజల నుంచి సరైన సమాధానం చెబుతారన్నారు. టిడిపి జనసేన ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్నదాతలకు ప్రతి ఏటా 20 వేల రూపాయలు, నిరుద్యోగులకు 3వేలు, మహిళా సంక్షేమ నిధి కింద 13 సంవత్సరాలు నిండిన మహిళలకు 1500 వందలు, ఉచితంగా మూడు సిలిండర్లు, ఆర్టిసి బస్సు ప్రయాణం తదితర పథకాలను అమలు చేస్తామన్నారు. జనసేన, టిడిపి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాడుతూనే మినీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. అంతకు ముందు వార్డు పరిధిలోకి రాగానే కందికుంట వెంకట ప్రసాద్‌కు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, 35వ వార్డు ఇన్‌చార్జ్ కొయ్య రాజేంద్రనాయుడు, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, చలపతి, గోపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వివరిస్తున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించండి - అనంతపురం జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

అనంతపురం, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి

కఠోర హత్యలు, హీనమైన నేరాలకు పాల్పడి ఏ కేటగిరిలో ఉన్న జిల్లాలోని రౌడీషీటర్లకు ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలో పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలని పోలీసులకు జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశించారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ పాత నేర పంథాకు స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించేలా సూచించాలని అన్నారు. లేదంటే చట్టం గట్టిగా పని చేస్తుందని హెచ్చరించాలని అన్నారు. వీరి గత నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, స్థితిగతులపై ఆరా తీయాలన్నారు. వీరు ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం తెలియజేయాలన్నారు. పాత పంథా మళ్లి పునరావృతమైతే పిడి యాక్టు, జిల్లా బహిష్కరణలు తప్పదని సూచించాలని అన్నారు. డబ్బు కోసం హత్యలకు పాల్పడే కిరాయి హంతకులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లకు బుద్ధిగా జీవించాలని, లేదంటే చట్టపరంగా ఉక్కుపాదం మోపుతామని అన్నారు. తోక జాడించి అల్లరఱ్లు, అలజడులకు, దౌర్జన్యాలు చేస్తున్నా, పాత పంథా కొనసాగిస్తున్నా తన ఫోన్ నెంబరు 9440796800 నెంబరుకు సమాచారం పంపాలన్నారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. బాధ్యులపై వవెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

నేడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి బృందం పర్యటన
- కూడేరు, రొద్దం, మడకశిర ప్రాంతాల్లో పర్యటన - దెబ్బతిన్న పంటల పరిశీలన

అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి టీడీపీ వ్యవసాయ కమిటీ సోమవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు బృందంలో ఉంటారన్నారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో కూడేరు మండలం ఇప్పేరు సమీపంలో దెబ్బతిన్న వేరుశనగ, ఉలవ పంటలను ఉదయం 10:30 గంటలకు పరిశీలిస్తారన్నారు. అక్కడే రైతులతో మాట్లాడతారన్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం చోలేమర్రి సమీపంలో వేరుశెనగ పంటను పరిశీలిస్తారన్నారు. అక్కడి నుంచి మడకశిర మండలం కఓడిగానిపల్లి వద్దకు చేరుకుని, దెబ్బతిన్న పొలాలను సందర్శిస్తారన్నారు.

అక్కడే వలస వెళ్లి వ్యవసాయ కూలీల కుటుంబ సభ్యులతో మాట్లాడతారని కాలవ వివరించారు. ఉమ్మడి జిల్లాలో వేరుశనగ రైతులు వరుస పంట నష్టాలతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని కాలవ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం రైతు పంటలు పెట్టడం, వర్షాలు లేక ఎండిపోవడం పరిపాటిగా మారిందన్నారు. వర్గాలు సక్రమంగా కురవక పంట పెట్టుబడుల రూపంలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 1500 కోట్ల మేర రైతులు నష్టపోయారన్నారు. గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 10 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగయ్యేదన్నారు. విభజిత అనంతపురం జిల్లాలో వేరుశనగ సాధారణ విస్తీర్ణం 5.77 లక్షల ఎకరాలైతే ఈ ఏడాది ఖరీఫ్‌లో 3.05 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగయిందన్నారు. సత్యసాయి జిల్లాలో సగం విస్తీర్ణంలోనే పంటలను సాగు చేశారన్నారు. ప్రతి సంవత్సరం వేరుశనగ విస్తీర్ణం తగ్గుతూ వస్తోందన్నారు. ప్రభుత్వ సహాయం లేక రైతులు పంటను పండించలేమని ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు భరోసా కల్పించడానికి వైసీపీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు కనీస శ్రద్ధ చూపడం లేదన్నారు. పాలకుల్లో చిత్తశుద్ధి, రైతుల పట్ల శ్రద్ధ లేకపోవడం వల్ల ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతా రహితంగా వ్యవహరిస్తోందన్నారు. సిఎం జగన్ వేరుశనగ రైతులను ఆదుకుంటానని ఎందుకు హామీ ఇవ్వడం లేదని కాలవ ప్రశ్నించారు. 2018లో ఖరీఫ్‌లో పంటలు నష్టపోతే ఇంత వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించలేదన్నారు. ప్రతి ఏటా పంట నష్టాలతో ఆర్థికంగా చితికిపోతుంటే, వైసీపీ ఎమ్మెల్యేలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కాలవ విమర్శించారు. కనీసం ఎండిపోయిన వేరుశనగ పంటను కూడా ప్రజాప్రతినిధులు పరిశీలించకపోవడం బాధ్యతా రాహిత్యమన్నారు. అందువల్లే క్షేత్రస్థాయిలో పరిస్థితి తీవ్రతను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తెలుగుదేశం పార్టీ ఈ పర్యటనలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

నారీ శక్తి సమ్మేళనం అనంతపురం, సత్యసాయి జిల్లా

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

అఖిల భారత మహిళా సమన్వయ వేదిక యోజనను సరించి నారీశక్తి సమ్మేళనాలు దేశమంతటా జరగాలనే యోజనలో భాగంగా నవంబర్ ఆదివారం అనంతపురం, సత్యసాయి జిల్లాలో నిర్వహించారు. ప్రాచీన కాలం నుంచి ఈ ఆధునీకరణ కాలం వరకు దేశ సర్వతోముఖాభివృద్ధికి ప్రపంచంలోని ఇతర స్త్రీల కంటే అత్యున్నత స్థాయిలో ప్రతిభ కనబర్చి యావత్ ప్రపంచానికే దిక్సూచిగా నిలిచింది భారతనారి. అటువంటి భారతావని కాలక్రమంలో పశ్చిమ దేశాల ప్రభావంతో భారతీయ సంస్కృతి సంప్రదాయాలు భారతీయ స్త్రీలలో కనుమరుగవుతున్న వేళ, వాటిని కాపాడుకోవడానికి, మహిళల సమన్వయకు పరిష్కారం మార్గాలను అన్వేషించడానికి, మహిళలను జాగృతం చేయడానికి మహిళా సమన్వయం వేదిక ఆధారంగా ఈ నారీ శక్తి సమ్మేళనం ఉద్దేశించబడినది. మహిళల కోసం, మహిళల చే, మహిళా భాగస్వామ్యంతోనే నిర్వహించాలని సంకల్పించి ఆంధ్రప్రదేశ్‌లో 13 ప్రాంతాలలో జరపాలని యోజన చేయబడింది. ఈ కార్యక్రమాన్ని ఎం.గౌతమి, ముదికొండ సుష్మ, కవిత, జయ లక్ష్మిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. అదే విధంగా ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడారు. ముఖ్య వక్తగా డా.కృష్ణ ప్రశాంతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, గాయత్రి, ఆది లక్ష్మి, కళ్యాణి, కౌసల్య, శ్రీదేవి, వాణి, నిఖిల, హరిణి, స్వాతి, చైతన్య, హేమంతి, నాగరత్న, లిఖిత, గౌరి, కవిత, సంధ్య, ప్రేమ, ఈ సమ్మేళనంలో కార్యకర్తలుగా పని చేశారు.

మాట్లాడుతున్న మహిళలు

పాత పెన్షన్‌పై జయప్రకాష్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నాం
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని మఆజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ తెలిపారు. దేశంలో ఉన్న ఉద్యోగుల ందరూ సంఘటితంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని పోరాటం చేస్తుంటే ఒక ఉద్యోగిగా, రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్‌గా ఉన్న జయప్రకాష్ మద్దతు ఇవ్వాల్సింది పోయి ఇలా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరుస్తూ దాదాపు 35 సంవత్సరాలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న ఉద్యోగులకు పెన్షన్ తీసేసి 5 సంవత్సరాలు పదవిలో ఉండే ఎమ్మెల్యే, ఎంపిలకు పెన్షన్ ఇవ్వడం సమంజసమా అని ప్రశ్నించారు. దేశ ఆర్థిక పరిస్థితులు దిగజారడానికి ఉద్యోగుల జీతాలు, పెన్షన్‌లు కారణం అని జయప్రకాష్ వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని విమర్శించారు. మాజీ ఐఏఎస్‌గా, ఒక రాజకీయ పార్టీ స్థాపకుడిగా దేశ ఆర్థిక పరిస్థితి గిగజారడానికి నిజమైన కారణాలు జయప్రకాష్ విశ్లేషణ చేయలేకపోయారా అని ప్రశ్నించారు. జయప్రకాష్ కూడా మాజీ ఉద్యోగి అని, ఆయనకు ప్రభుత్వం పెన్షన్ వస్తుందనే విషయం మర్చిపోయారేమో అని అన్నారు.

విజయభాస్కర్

పాత పెన్షన్ సాధించేంత వరకు పోరాటం - ఏపిటిఎఫ్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఆదివారం ఏపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ జిల్లా అధ్యక్షులు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు పాల్గొన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా నెలలో ఒకటవ తారీఖునే జీతాలు చెల్లించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని 117 జీవో రద్దు చేయాలని ఉపాధ్యాయుల పనిభారం తగ్గించాలని సిపిఎస్ జీపిఎస్ ఆమోదయోగ్యం కాని ఉద్యోగులకు పాత పెన్షన్ విధానమే సరైనదని అది సాధించే వరకు కలిసి వచ్చే సోదర సంఘాలతో కలిసి సాధించే వరకు పోరాటం చేస్తామని హృదయ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, రఫీ, సత్యప్రసాద్, వెంకటసుబ్బయ్య, శ్రీనివాస్‌నాయక్, రామకృష్ణ, నాగరాజు, నరసింహులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నేతలు

వైఎస్ఆర్‌సిపి సాంప్రదాయ మత్స్యకారుల సంఘం ఏర్పాటు

అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రరాష్ట్రంలో మొదటిసారిగా సాంప్రదాయ మత్స్యకారుల సంఘాన్ని (వైఎస్ఆర్ ఎస్ఎంఎస్)ను వైఎస్ఆర్‌సిపికి అనుబంధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం వైఎస్ఆర్‌సిపి జిల్లా ఆఫీసు అనంతపురంలో జరిగింది. ఈ సమావేశానికి వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కెవి.రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం బెస్త కులస్తులను మొదటిసారిగా గుర్తించి, బెస్త కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఏకైక నాయకుడు జగన్ ఒక్కడేనని, అతేకాకుండా సాంప్రదాయ మత్స్యకారులకు ఒక మంత్రి ఒక రాజ్యసభ, 3 ఎమ్మెల్సీ పదవులను ఇచ్చి గౌరవించిన ఏకైక ప్రభుత్వమని, సమానత్వానికి పెద్దపీట వేసిన పార్టీగా వైఎస్ఆర్‌సిపి చరిత్రలో నిలిచి పోతుందని నమ్మి రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా సాంప్రదాయ మత్స్యకారులు సంఘాన్ని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని రాష్ట్రంలో గల అన్ని జిల్లాలో నియోజకవర్గాల్లో బెస్త కార్పోరేషన్ డైరెక్టర్లు బాధ్యత తీసుకొని, నిర్మించడనాఇకి అహర్నిశల కృషి చేస్తామని, అందులకు బెస్త కులస్తులం దరూ వైఎస్ఆర్‌సిపి గొడుగు కిందికి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాకు వైఎస్ ఆర్‌సిపి ఎస్ఎంఎస్‌కు తాత్కాలిక జిల్లా కమిటీ, అలాగే మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షులుగా కెవి.రమణ, బాలన్న, రంగప్ప, జిల్లా అధ్యక్షురాలుగా కె.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా బెస్త రాజేష్, ఉపాధ్యక్షులుగా నరప్ప, ఎర్రి స్వామి, సహాయ కార్యదర్శిగా ఉరవకొండ రామన్నని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే మహిళా అధ్యక్షురాలుగా బి. రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా తాడిపత్రికి చెందిన బెస్త మహేశ్వరి, ఉపాధ్యక్షులుగా రామలక్ష్మి, సహాయ కార్యదర్శిగా కె.గాయత్రిని ఎన్నుకోవడం జరిగిందని కెవి.రమణ పేర్కొన్నారు.

మాట్లాడుతున్న కెవి.రమణ

థాంక్యూ అనంతన్న
- ఎమ్మెల్యేను సత్కరించిన ఉపాధ్యాయ సంఘం నేతల

అనంతపురం సిటీ, నవంబర్ 5 ప్రభాతవార్త

అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని ఉపాధ్యాయ సంఘం నేతలు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఇటీవల విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ జిల్లాలో పర్యటించిన సందర్భంలో చిన్నచిన్న కారణాలతోనే ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేశారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘం నేతలు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సస్పెన్షన్ అక్రమమని వాటిని రద్దు చేయించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తోపాటు విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి సస్పెన్షన్‌కు గురైన అనంతపురం నగరంలోని వైఎస్ఆర్ మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయులు జయ లక్ష్మితోపాటు ఇతర ఉపాధ్యాయురాలిని, అధికారుల సస్పెన్షన్‌పై పునరాలోచన చేయాలని సూచించారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచనలను పరిగణలోకి తీసుకున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకుని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆదివారం సస్పెన్షన్ ఎత్తి వేసిన ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి తోపాటు ఉపాధ్యాయ సంఘం నేతలు హృదయ రాజు, కుల శేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మహ్మద్ రఫీక్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు కలిసి సస్పెన్షన్ ఎత్తివేయడానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యేను పూలమాలలతో, శాలువాతో సత్కరించి కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనంతను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

కురుగుంటలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి అనూహ్య స్పందన
- గ్రామ పంచాయితీ కార్యదర్శిపై ఎమ్మెల్యే సీరియస్ - ఇళ్ల పట్టాలు పంపిణీ

అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని అనంతపురం రూరల్ మండలం కురుగుంట వైఎస్ఆర్ కాలనీలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి కాలనీవాసులు బ్రహ్మరథం పట్టారు. మీ మేలు మర్చిపోలేము అని అభిన దనలు గుప్పించారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజల నుంచి గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో మంచి స్పందన లభించింది. ఇదే సమయంలో చిన్నచిన్న సందుల్లో కూడా రోడ్లు డ్రైనేజీలు వేయాలని, కరెంట్ పోల్స్ వేసి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, అర్హులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కొన్ని చోట్ల సమస్యలు కూడా విన్నవించుకున్నారు. చిన్నచిన్న సందర్భాల్లో రోడ్డు వేయాలని కొందరు కాలనీ వాసులు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీసుకురాగా గ్రామ పంచాయితీ తరపున నిధులు పోగు చేసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందులో భాగంగా మెంచర్ల వారితో పనులు వసూలు చేసి నిధులు సమకూర్చుకోవాలని గ్రామ పంచాయితీ కార్యదర్శిని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్లాట్లు వేసి స్థలాలు విక్రయించే రియల్ ఎస్టేట్ వారితో నిబంధనల ప్రకారం పన్నులు వసూలు చేసి అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టలేదని కురుగుంట గ్రామ పంచాయితీ కార్యదర్శిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాలనీలో ప్రధాన రహదారికి ప్రభుత్వం 30 లక్షల గ్రాంట్ ఇస్తే తాను సొంతంగా మరో 50 లక్షలు చేసుకొని రోడ్డు వేయిస్తున్నానని, వివిధ అభివృద్ధి పనులు చురుగ్గా సాగాలంటే పనులు కూడా వసూలు చేయాలి కదా అని అధికారులపై ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు. తమ కాలనీకి అవసరమైన కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులకు నిధులు ఎక్కువగా ఇవ్వాలని కానీ వాసులు వినిపించుకున్నారు. ఈ సందర్భంగా కురుకుంట పంచాయితీలోని 78 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ వైసిపి మండల కన్వీనర్ రాధమ్మ, స్థానిక నాయకులు మాధవరెడ్డి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు వైకాపా ప్రభుత్వం కార్యక్రమంలోని దృశ్యాలు

ప్రజాభ్యున్నతికి పాటుపడుతూ జనసేపపార్టీని గెలిపిస్తాం
- జనసేనపార్టీ నేతలు అరికెర జీవన్, మునగల అనీల్

పామిడి, నవంబర్ 05 ప్రభాతవార్త

ప్రజలతో మమేకమై వారి అభ్యన్నతికి పాటుపడుతూ జనసేనపార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆపార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి అరికెర జీవన్ కుమార్, నియోజకవర్గ నాయకులు మునగల అనీల్‌కుమార్ పేర్కొన్నారు. మన ఊరు మన జనసేనపార్టీ కార్యక్రమంలో బాగంగా ఆదివారం స్థానిక అంబా భవాని, నాగిరెడ్డి, బిసి కాలనీల్లో పర్యటించిన ఆపార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి అరికెర జీవన్‌కుమార్, నియోజకవర్గ నాయకులు మునగల అనీల్‌కుమార్ ప్రతిఇంటిని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకుంటూ రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే జనసేనపార్టీకి అండగా ఉంటూ గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పామిడిలో ఎక్కడచూసినా పారిశుద్ధ్యం లోపించి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైందని తద్వార మురికికూపంగా మారిపోయి దేమలు విజృంభిస్తుండటం కారణంగా ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదముందని అన్నారు. ఎప్పటికప్పుడు వివిధ ప్రాంతాలను సందర్శించి ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజాప్రతినిధులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పాలకులకు దనార్జనపై ఉన్నటువంటి శ్రద్ధ ధరలను నియంత్రించటంలో లేదని విమర్శించారు. అభివృద్ధి ప్రజాభ్యున్నతి జనసేనపార్టీ లక్ష్యం అని ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూనే పార్టీ గెలుపు కోసం సైనికుల్లా కృషి చేస్తామని వెల్లడించారు. ఈకారక్రమంలో జనసేనపార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్షా, సూర్య, కార్యదర్శి వడ్డే రాము, జి.కొట్టాల సూర్యనారాయణ, జనసైనికులు మహేష్, సిద్ద, నాగ, ఖాజా, నూర్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జనసేనపార్టీ నాయకులు.

చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుంది - గ్రంధాలయ అధికారణి వెంకటలక్ష్మి

పామిడి, నవంబర్ 05 ప్రభాతవార్త

చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యశించి సమాజాన్ని చదువుతూ దేశాభివృద్ధికి పాటుపడాలని గ్రంధాలయ అధికారణి వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. గ్రంధాలయం నందు గ్రూప్-2,3, డిఎస్సీకి సంబందించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని నిరుద్యోగ యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆదివారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో గ్రంధాలయ అధికారిణి వెంకటలక్ష్మి కోరారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించటమే గ్రంధాలయశాఖ లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు పట్టుదల, కృషి ఎంతో అవసరమని వీటిని ఆచరించటం ద్వార విజయాన్ని చేరుకోవచ్చని సూచించారు. నిరుద్యోగ యువత విద్యార్థుల విన్నపం మేరకు ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ గ్రూప్-2,3, డిఎస్సీ పుస్తకాలు సమకూర్చటం జరిగిందన్నారు. గ్రూప్-2,3కి సంబందించిన పుస్తకాలు భారతదేశ చరిత్ర, జాగ్రఫీ, ఇండియన్ ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, భారత బౌగోళిక శాస్త్రం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, ఆంధ్రప్రదేశ్ చరిత్ర, ఏపీ పీఎస్ఈ భారతీయ సమాజం 2023, ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆర్థిక సర్వే, భారత ఆర్థిక సర్వే, డిఎస్సీకి సంబందించి టెట్ శిశు వికాసం, ఆధ్యాపక శాస్త్రం, టాప్-30, టెట్, డిఎస్సీ మోడల్ పేపర్స్, విద్యా దృక్పదాలు, 5జి టెక్నాలజీ, జనరల్‌నాలెడ్జ్ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని గ్రంధాలయ అధికారిణి వెంకటలక్ష్మి వెల్లడించారు.

గ్రంధాలయంలో అందుబాటులో ఉన్నటువంటి గ్రూప్-2,3, డిఎస్సీ పుస్తకాలు

38వ డివిజన్‌లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

అనంతపురం అర్బన్, నవంబర్ 5 ప్రభాతవార్త

38వ డివిజన్లఓ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం 38వ డివిజన్‌లో నిర్వహించి ఇంటింటికీ తిరిగి నిర్వహించ